17 వ వసంతంలోకి

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

బుధవారం 14 ఫిబ్రవరి 2024 | పేజీలు : 10


ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయడం

## తమ అదృష్టంగా భావించాలి

3 లో ▸▸ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ▸▸ బదిలీపై వెళ్లిన జిల్లా అధికారులకు ఆత్మీయ వీడ్కోలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13):

# జాతీయ స్థాయిలో ఆదర్శ గ్రామ పంచాయితీగా చీమలదరిని

▸▸ అ ఘనత మాజీ సర్పంచ్ నరసింహారెడ్డికి దక్కుతుంది ▸▸ కేంద్ర టెలికాం శాఖ సహాయ మంత్రి దేవ్ సింగ్ చౌహాన్

▸▸ మొమిన్‌పేట మండలం చీమలదరి గ్రామాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి దేవ్ సింగ్ చౌహాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి/మొమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి13) : దేశానికే ఆదర్శ గ్రామంగా చీమలదరి గ్రామాన్ని తీర్చిదిద్దిన ఘనత మాజీ సర్పంచ్ నరసింహారెడ్డికే దక్కిందని కేంద్ర టెలికాం సహాయ శాఖ మంత్రి దేవ్ సింగ్ చౌహాన్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండల పరిధిలోని చీమలదరి గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలోకి ప్రవేశించే ముందు పోలీసుల ప్రత్యేక గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం స్మార్ట్ విలేజ్ గా ఎంపికైన సందర్భంగా చీమలదరి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోనే స్మార్ట్ విలేజ్ గా ఎంపికైన చీమలదరి గ్రామాన్ని తీర్చిదిద్దడంలో గ్రామ మాజీ సర్పంచి నరసింహారెడ్డి పాత్ర చాలా ఉందన్నారు. మిగతా 3లో



# ప్రజలు నచ్చిన పాలకులు కావాలి

- చల్ల వంశీ చందర్ రెడ్డి -కేశంపేట్ మండలంలో పలు గ్రామాలలో న్యాయ యాత్ర



కేశంపేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13):

పాలమూరు న్యాయ యాత్ర కార్యక్రమంలో భాగంగా కేశంపేట్ మండల పరిధిలోని నిడుద వెళ్ళి , లేమామిడి, కాకునూర్,సుందర పూరం గ్రామాలలో న్యాయ యాత్ర కార్యక్రమంలో పాల్గొని కేశంపేట ముఖ్య కూడలిలో కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మెంబర్ చల్ల వంశీ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాట్లాడుతూ... మిగతా 2లో

## బిఎంసిలోని 2024 -25 వార్షిక బడ్జెట్ 82 కోట్ల 78 లక్షలు

కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు వార్షిక బడ్జెట్‌కు ఏకాభిప్రాయంతో ఆమోదం





బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 13); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వార్షిక బడ్జెట్ 82 కోట్ల 78 లక్షలకు ప్రజా ప్రతినిధులు ఏకాభిప్రాయంతో ఆమోదం తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మిగతా 2లో




సూర్య
బుధవారం
14 ఫిబ్రవరి 2024

## విద్యార్థులు చదువులో ఒత్తిడికి గురికాకూడదు



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 13): విద్యార్థులు పరీక్షలలో ఒత్తిడి లేకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సి జి ఆర్ సంస్థ ప్రతినిధి రజనీకాంత్ పేర్కొన్నారు.పర్యావరణ సంస్థ, ఆయిస్టర్ స్వచ్ఛంధ సంస్థలు సంయుక్తంగా మంగళవారం కందుకూరు మండలంలోని నేదునూర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ లలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం అయిస్టర్ యూనిట్ ఐశ్వర్య కసిఫా, భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి జి ఆర్ సమస్త ప్రతినిధి రజినీకాంత్ విద్యార్థులతో మాట్లాడుతూ... విద్యార్థులకు భవిష్యత్తులో 10వ తరగతి అనేది తమ జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంచడానికి ద్రోహదపడుతుందని, అనంతరం కేరియర్ గైడెన్స్ లో భాగంగా విద్యార్థులు 10 వ తరగతి తరువాత ఎంచుకునే గ్రూప్ ఆలోచించి తీసుకోవాలని అన్నారు. ఇంటర్ అంటే లైఫ్ కి ఎంటర్ వంటిదని సూచించారు. అనంతరం విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీధర్,నేదునూర్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, పులిమామిడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... సీజీఆర్ ఆయిస్టర్ సంస్థలు నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆయిస్టర్ సంస్థ సభ్యులు పల్లవి, విజయ్, కిరణ్, సుమిత్, గణేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపులైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి

### బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచినీటి సమస్యలు పరిష్కారం కావడానికి చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో భాగంగా అత్తాపూర్ నుంచి పీ అండ్ టీ కాలనీ మీదుగా రావాల్సిన వాటర్ పైపులైన్ పనులు నూతనంగా వేస్తున్న రోడ్ల కారణంగా ఆగిపోవడం జరిగిందని కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కాంగ్రెస్పార్టీ నాయకులతో కలిసి మంచినీటి పైపులైన్ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పూలపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. స్థానిక నాయకుల అలసత్వం కారణంగా ఇన్ని సంవత్సరాలు రోడ్లు నిర్మాణ పనులు నత్తనడకన సాగాయన్నారు. గత రెండు సంవత్సరాలుగా రిజర్వాయర్లు నిర్మించిన నిరుపయోగంగా ఉన్నాయని గుర్తు చేశారు. దీంతో పాటు హెచ్ఎండీఏ అధికారులు అత్తాపూర్ నుంచి బీజేఎంసీ కార్పొరేషన్కు నూతనంగా వేస్తున్న వంతెన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అధికారులు త్వరితగతిన వంతెన పనులు పూర్తి చేస్తే ఈ ప్రాంతం నుంచి వచ్చే మంచినీటి పైపులైన్ పనులు కూడా త్వరగా పూర్తి అవుతాయని సూచించారు. నీటి కష్టాలు రాకముందే వాటర్ పైపులైన్ పనులు పూర్తి చేస్తే బండ్లగూడకు నీటి సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హిమాయత్సాగర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట విష్ణు, లక్ష్మణ్, రాంప్రసాద్, మేద సుధాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎంసిలోని 2024 -25 వార్షిక బడ్జెట్ 82 కోట్ల 78 లక్షలు

**మొదటిపేజీ తరువాయి...** ఈ సమావేశానికి మేయర్ చిదిరింత పారిజాత నర్సింహారెడ్డి మేయర్ అధ్యక్షతన వహించారు. ఈ బడ్జెట్ సమావేశంలో అంశాల వారీగా సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ వార్షిక సంవత్సరానికి గాను 82 కోట్ల 78 లక్షల రూపాయలతో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ....కార్పొరేషన్ పరిధిలో నూతనంగా కాలనీలు నివాసాలు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో డ్రైనేజీ రోడ్ల నిర్మాణం చేపట్టడం యస్ యన్. డి .పి నిర్మాణాలకు 39 కోట్లు, మిగిలిన బడ్జెట్లో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను మెయింటెనెన్స్ కొరకు వినియోగించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కార్పొరేషన్ అన్ని విధాల పూరి చేయడానికి చర్యలు చేపడుతున్నామని, అదేవిధంగా రానున్న వర్షాకాలానికి ప్రజలకు అలాంటి ఇబ్బందులు కలగకుండా అనుకూలంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు కార్పొరేషన్ అధికారులు ఏకాభిప్రాయంతో ఆమోదం తెల్పడం అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ సుమన్ రావు, 01వ నుండి 31వ కార్పొరేటర్లు సభ్యులు, డి ఈ ఈ, ఏ ఈ ఈ లు బిక్కు నాయక్, వినీల్ గౌడ్, మేనేజర్ నగేష్ బాబు, ఆర్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, అకౌంటెంట్ వనజ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు నచ్చిన పాలకులు కావాలి

**మొదటిపేజీ తరువాయి...** గత ప్రభుత్వంపై విమర్శ వస్త్రాలు వదిలారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నచ్చిన పాలకులు కావాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి, కేశంపేట్ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, యూత్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్, పాపిరెడ్డిగూడెం నరసింహులు సీనియర్ నాయకులు యలగమోని యాదయ్య,కరుణాకర్ రెడ్డి,మైనార్టీ నాయకులు ఇబ్రహీం,ఎస్ టి సెల్ నాయకులు రూప్ల నాయక్ ,ఎస్ సి సెల్ నాయకులు భాస్కర్,మహిళ నాయకులు అనసూయమ్మ , కిసాన్ సెల్ నాయకులు రాములు, కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ గిరి యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్ , తదితరులు పాల్గొన్నారు..

## మైసమ్మ ఆలయంలో చోరీ

### – ఆభరణాలు ఎత్తుకెళ్ళిన దుండగులు



కొత్తూర్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 13): కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని మాందోని మైసమ్మ ఆలయంలో గుర్తుతెలియని దుండగులు సోమవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. అమ్మవారి ముక్కుపుడక, మంగళ సూత్రం, వెండి కిరటం, తీర్థం గిన్నె హుండీలోని 3వేల రూపాయల నగదును దుండగులు అపహరించినట్లు ఆలయ పూజారీ గజవాడ విద్యాసాగర్ తెలిపారు. ఈ మేరకు అమ్మవారి ఆలయంలో జరిగినట్లు గుర్తించిన ఆలయ పూజారి మంగళవారం కొత్తూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటనాస్థలానికి ఎస్.ఐ శ్రీనివాస్ పోలీసులతో కలిసి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు ఆలయ పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.



## రోడ్డు కోసం ఆలయాన్ని తొలగించొద్దు

### అధికారులకు మామిడిపల్లి బిజెపి నాయకుల హెచ్చరిక





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి13):హిందూ దేవుళ్ళపై నాయకులు, అధికారులు చిన్న చూపు చూడడం సరైన పద్ధతి కాదని అన్నారు మామిడిపల్లి బిజెపి నాయకులు.బాలాపూర్ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామం నుండి శంషాబాద్ కు వెళ్లే దారిలో అతి పురాతనమైన పెద్దమ్మ తల్లి ఆలయం ఉంది.అయితే రోడ్డు వెడల్పు కోసం ఆలయాన్ని తొలగించాలని కొంతమంది నాయకులు,జిఎంఆర్ సంస్థ యాజమాన్యం ఫిర్యాదుతో మంగళవారం కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్, బాలాపూర్ ఎమ్మార్వో మాధవి రెడ్డి,అధికారులు ఆలయాన్ని కూల్చే ప్రయత్నం చేయగా,విషయం తెలుసుకున్న మామిడిపల్లి బిజెపి నాయకులు ఈరంకి విశ్వనాథ్ గౌడ్, లిక్కీ విజేందర్ రెడ్డి,ఇసంపల్లి అనిల్ గౌడ్, గ్రామస్తులు అక్కడికి చేరుకొని ఆలయాన్ని తొలగించే ప్రయత్నాన్ని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా మామిడిపల్లి బిజెపి నాయకులు మాట్లాడుతూ.కొంతమంది రాజకీయ నాయకులు, జిఎంఆర్ సంస్థ యాజమాన్యల ప్రయోజనాల కోసమే అమ్మవారి ఆలయాన్ని తొలగించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు.రోడ్డు వెడల్పు చేసే ముందు ఇక్కడ అమ్మవారి ఆలయం ఉందని అధికారులకు,నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు.రోడ్డు కోసం ఆలయాన్ని తొలగించడం సబబు కాదని అధికారులకు సూచించారు.అతి పురాతన మైన ఆలయం మామిడిపల్లి పెద్దమ్మ తల్లి ఆలయం అని, సంవత్సరాల తరబడి గ్రామ దేవతగా పెద్దమ్మ తల్లి పూజలు అందుకుంటుందన్నారు. ఆలయాన్ని తొలగిస్తే గ్రామానికి అరిష్టం కలుగుతుందని అధికారులకు తెలిపారు.అలా కాదని అమ్మవారి ఆలయాన్ని తొలగించే ప్రయత్నం చేస్తే పెద్ద ఎత్తున ధర్నా చేయడానికయినా సిద్ధంగా ఉన్నామని మామిడిపల్లి గ్రామస్తులు,బిజెపి నాయకులు అధికారులకు హెచ్చరించారు.

## దొరసాని బంజారా సాంగ్ పోస్టర్ విడుదల చేసిన జడ్పిటిసి



కడ్తాల్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 13): కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం దొరసాని బంజారా సాంగ్ పోస్టర్ను కడ్తాల్ జడ్పిటిసి , రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ దొరసాని బంజారా సాంగ్ బుధవారం ఉదయం 8 గంటలకు దిల్దార్ ధనరాజ్ యూట్యూబ్ ఛానల్లో విడుదల కానున్నట్లు తెలిపారు. అదే విధంగా జడ్పిటిసి దశరథ్నాయక్ మాట్లాడుతూ బంజారా పాటలు సోషల్ మీడియాలో అందరికీ అందుబాటులో ఉంటున్నాయని, ఈ సాంగ్ కూడ విజయవంతమవుతుందని తెలిపారు. బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టడం కోసం యువకులు చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. జాతి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం యువకులు ఇదేవిధంగా కృషి చేయాలని దశరథ్నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, సింగిల్విండో డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ వార్డు సభ్యులు శ్రీను, భీమన్, నాయకులు శ్రీను, రాజశేఖర్, ధనరాజ్, పాండు, సూర్య, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండకు తరలిన పట్నం బీఆర్ఎస్ నాయకులు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): నల్లగొండలో జరిగిన బహిరంగ సభకు పట్నం బీఆర్ఎస్ నాయకులు భారీగా తరిలారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ నాయకులు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరిలారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కృష్ణానది ప్రాజెక్టులను కేంద్రానికి అప్పుజెప్పడం మూర్ఖత్వమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలతో తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కృష్ణ నీటి ప్రాజెక్టులను KRMB కి అప్పగించడానికి జరుగుతున్న కుట్రలను వ్యతిరేకంగా నల్గొండలో నిర్వహించిన బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలించి విజయవంతం చేసినట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయడం తమ అదృష్టంగా భావించాలి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13):ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయడం తమ అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బదిలీపై వెళ్తున్న జిల్లా అధికారులకు ఆత్మీయ వీడుకోలు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న జిల్లా అధికారులు సీఈఓ జానకి రెడ్డి, డిప్యూటీ సీఈవో సుభాషిని, డిపిఓ తరుణ్ కుమార్, డిఆర్డిఓ కృష్ణన్, డిడబ్ల్యుఓ లలిత కుమారి, ఎక్సైజ్ సూపరింటెం డెంట్ నవీన్ చంద్ర, డిఎల్పిఓ అనిత లను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఆత్మీయ వీడుకోలు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ... అధికారులు అంకితభావంతో ప్రజలకు సేవలందించే క్రమంలో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. పదిమందికి మేలు చేసినప్పుడే ఉద్యోగానికి న్యాయం చేసిన వారమవుతామని తెలిపారు. జిల్లాలో సమర్ధవంతంగా పనిచేసిన అధికారులు బదిలీ అయినప్పటికీ ఉద్యోగ నిర్వహణలోఎక్కడికి వెళ్లినా కొత్త ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లాలో కష్టపడి పనిచేసే అధికారులు బదిలీ అవుతున్న క్రమంలో బాధ ఉన్నప్పటికీ ఇప్పటివరకు జిల్లాకు మీరు అందించిన సేవలు సంతృప్తిని కలిగించిందని ఆయన అన్నారు. బదిలీ అయిన అధికారులు తాము పనిచేసే ప్రాంతాల్లో కూడా సిబ్బంది సహాయ సహకారాలతో ఉత్తమ సేవలందించాలని ఆయన అభిలాషించారు. ఉద్యోగులందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే ఉద్యోగానికి న్యాయం చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఓ రేణుకా దేవి, డిసిఎస్ఓ రాజేశ్వర్, డీఎస్సీడబ్ల్యుఓ మల్లేశం, డిటిడబ్ల్యా కోటాజి, డివైఎస్ఓ హనుమంతరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబుమోజస్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ అధికారి అనిల్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామి రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి , డీఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, డిబిసిడబ్ల్యుఓ ఉపేందర్, డిఎల్పిఓ శంకర్ నాయక్, ఏంపివో నాగరాజు, జిల్లా అధికారులు, ఏంపిడీవోలు, ఎంపివో లు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఆదర్శ గ్రామ పంచాయితీగా చీమలదరిని

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. చీమలదరి గ్రామంలోని ప్రతి ఇంటికి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ద్వారా ప్రతి ఇంటికి, ప్రతి పౌరునికి ఆన్లైన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. మారుమూల గ్రామమైన చీమలరి గ్రామానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. దేశానికి ఇలాంటి ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దే ప్రజా ప్రతినిధులు మునుముందు ఈ గ్రామానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. గ్రామానికి తన వంతు అవసరమైన టెలికాం సర్వీస్ ద్వారా ఎలాంటి సహాయాన్ని అయినా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. చీమలదరి గ్రామంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మీ సేవా సెంటర్ కావాలని కోరగా కలెక్టర్ నారాయణ రెడ్డి స్పందించి దానికి అవసరమైన నివేదికను పంపించాలన్నారు. అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల పనితీరు ఎలా ఉన్నదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ చీఫ్ కోఆర్డినేటర్ చాగంటి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది, మండల పరిషత్ వైస్ ఎంపీపీ మానస, బాల్‌రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 15 నుండి శ్రీ కోదండ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు

- ఆలయ ధర్మకర్త విశ్వకర్మ రమేష్ ఆచార్యులు



ఆలయంలో కొలువైన ఉత్సవమూర్తులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13):ఈనెల 15 నుండి కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టప హాడ్ గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న ట్లు ఆలయ ధర్మకర్త విశ్వకర్మ రమేష్ ఆచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ఈనెల 15న గురువారం రోజు ఉదయం సుప్రభాతం, అకండ దీపారాధన, కళాశారాధన, శ్రీ గణపతి పూజ, నవగ్రహ పూజ, శ్రీ సీతారామ, శ్రీ హనుమాన్, శ్రీ గాయత్రీ దేవి, శివలింగ పూజ, నాగదేవత, రేణుక ఎల్లమ్మ దేవత, శ్రీ వీర హనుమాన్, శ్రీ గురుదత్త, సర్వదేవత పూజలు, ధ్వజరోహణములు జరుగును. రాత్రికి పల్లకి సేవ భజనలు తత్సంగం సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించను న్నారు. 16 శుక్రవారం ఉదయం సుప్రభాతం, సర్వదేవత పూజలు, హవనం, మధ్యాహ్నం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించి రాత్రికి పల్లకి సేవ భజన సత్సంగ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించను న్నారు. తెల్లవారు జామున రథోత్సవం జరగనుంది. 17 శనివారం ఉదయం సుప్రభాతం,మహా పూజలు, సాయంత్రం పలికి సేవ, శకటోత్సవం (బండ్లు తిరుగుట) చక్రతీర్థం, మంగ ళహారతిలో కార్యక్రమం సమప్తం పగులున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయ వంతం చేయాలని వారు కోరారు.



ఆలయ ధర్మకర్త రమేష్ ఆచార్యులు.

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నేతలు



జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న జెడ్పి చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డిని యాలాల్ మండల బీఆర్ఎస్ నేతలు అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. అందులో కలిసిన యాలాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డె రాములు, బెన్నూర్ ఎంపీటీసీ లక్ష్మప్ప, జుంటుపల్లి మాజీ సర్పంచ్ రాఘవేంద్రరావు యాదవరెడ్డి మాజీ ఎంపీటీసీ రాజు,శరణ్ భూపాల్ అగ్గనూర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు



మృతి చెందిన గొర్రెల వద్ద రైతులు

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): దోమ మండల పరిధిలో కొత్తపల్లిగ్రామంలో రైతు మల్లేష్ గొర్రెలు సుమారు 50కిపైగా వీధి కుక్కల దాడిలో మృతి చెందాయి. ఈ విషం తెలుసుకున్న పిఎస్పి ఎస్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ రైతుని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతు గొర్రెల పెంపకం కోసం జీవన ఉపాధి కోసం అప్పు చేసి గొర్రెలు తెచ్చుకుంటే కుక్కలు దాడి చేయడం చాలా బాధాకరమని వెంటనే కలెక్టర్ కానీ స్థానిక ప్రజాప్రతిని స్పందించి రైతును ఆదుకోవాలని కోరారు.

## ఇల్టా ఆద్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వికారాబాద్‌జిల్లా ఆద్వర్యంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. బాలిక పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో డ్రామాలో కొంశెట్టి పల్లి జెడ్పిహెచ్ ఎస్ విద్యార్థులకు, స్పెల్ దిజార్ట్‌లో మేకవనంపల్లి గ్రామ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు బహుమతులు సాదించారు. ఆంగ్లభాషపై పట్టు సాదించ డానికి ఇలాంటి ప్రోగ్రామ్‌లు ఉపయోగపడతాయని జిహెచ్ఎం. రాజశేఖర్, శ్రీశైల ంలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్టా జిల్లా అధ్యక్షులు సునితా, ప్రధాన కార్య దర్శి ప్రేమ్‌కుమార్ గౌడ్, వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిరు ఉద్యోగులపై చిత్ర హింసలు

- అమానుషాంగా కర్రలు, ఆయుధాలతో దాడి
- లాంగ్ డ్రైవ్ యాజమాన్యం నిర్వాహకం



మేడిపల్లి మేజర్ న్యూస్ ఫిబ్రవరి 13 : చిరు ఉద్యోగులపై దాడి చేసి చిత్రహింసలకు గురిచేసిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... మేడిపల్లిలో గల లాంగ్ డ్రైవ్ కార్స్ సంస్థలో పని చేస్తున్న సిబ్బంది రిషిత, మధుమిత, సాయితరుణ్, ఓటేడ్, నితిన్, యోగిలు వివిధ హెూదాలలో విధులు నిరివర్తిస్తున్నారు. అయితే ఉన్న ఫలంగా ఆదివారం సాయింత్రం ఈ ఆరుగురు సిబ్బందిని సంస్థ యాజమాని కోప్పుల హారిధీప్ రెడ్డి. హెస్ఆర్ సాయి ప్రసన్న, అనుషా. పూజా, మహేష్, రాజా, ముత్తూ, సాయి, అలీమ్, కుమార్, వంశీలు కుమ్మక్కై ముకుమ్మడిగా బాధితులపై తీవ్రంగా అమానుషాంగా ఆఫీసులోనే బంధించి వారిపై కర్రలు, వివిధ ఆయుధాలతో చితకబాదారు. చివరకు వారు అక్కడి నుంచి తప్పించుకోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ చేరుకోని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. పోలీస్‌లు పట్టించుకోక పోవడంతో బాధితులు ధర్నాకు దిగడంతో పోలీస్‌లు జోక్యం చేసుకొని దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి తెలిపారు.

## ఏసిబి వలలో... తహశీల్దార్ సత్యనారాయణ

- రూ.10 లక్షలు డిమాండ్..
- పక్కా ప్రణాళికతో పట్టుకున్న ఏసిబి అధికారులు



ఏసిబి అధికారులకు డబ్బుతో పట్టు పడిన తహశీల్దార్, డ్రైవర్

షామిర్ పేట, మేజర్ న్యూస్(ఫిబ్రవరి,13):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్పేట మండల తహసీల్దార్ సత్యనారాయణ ఏసీబీ వలకు చిక్కారు. రూ. 10 లక్షలు లంచం తీసుకుంటూ అధికారులకు పట్టుబడ్డారు. గచ్చిబౌలిలో ఉంటున్న ఓ వ్యక్తికి చెందిన భూమి శామీర్పేటలో ఉంది. దానికిసంబంధిం చిన పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేసేందుకు తహసీల్దార్ రూ. 10 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. పక్కా ప్రణాళికతో..సత్యనారాయణ డ్రైవర్ బద్రి డబ్బు తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గాపట్టుకున్నా రు. ఆయన తీసుకోమంటేనే డబ్బు తీసుకున్నట్లు డ్రైవర్ అంగీకరించినట్లు ఏసీపీ అధికారులు తెలిపారు. దీంతో తహసీల్దారు సత్యనారాయణ ను అదుపులోకి తీసుకున్నారు.

## నాలాలో చేపట్టిన అక్రమ కట్టడం తొలగింపు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 13):నాలాను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని ఇరిగేషన్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. మండలంలోని చౌదరి గూడ గ్రామంలో నాలను ఆక్రమించి చేపట్టిన బేస్మెంట్ నిర్మాణాన్ని ఇరిగేషన్ ఏఈ పరమేశ్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. నాలలను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని ఏఈ పరమేష్ హెచ్చరించారు.

సూర్య

బుధవారం
14 ఫిబ్రవరి 2024

# గత పాలకుల వివక్షతో బ్రాహ్మణపల్లి సమగ్రాభివృద్ధికి నోచుకోలేదు

**▶▶ బ్రాహ్మణపల్లి విద్యుత్ ఉపకేంద్రం మంజూరై ఏండ్లు గడుస్తున్నా గత పాలకులు పట్టించుకోలేదు ▶▶ గ్రామాభివృద్ధికి పంచాయతి పాలకవర్గం చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులివ్వకుండ వేదించారు ▶▶ ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డికి స్థానిక సమస్యలను నివేదించిన వెంటనే స్పందించి రూ.10లక్షలతో రెండు సిసిరోడ్లు , ఆర్కపల్లి - బ్రాహ్మణపల్లి గ్రామాల మధ్య వాగుపై వంతెన ▶▶ నిర్మాణానికి చొరవచూపడం పట్ల గ్రామస్థులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు : మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): కాంగ్రెస్ సర్పంచ్‌గా గెలిచిన తనపట్ల బిఆర్ఎస్‌కు చెందిన కల్వకుర్తి గత ఎమ్మెల్యే ఎనలేని వివక్ష చూపుతూ బ్రాహ్మణపల్లి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరుచేయకుండ వివక్ష చూపడంతో తమ గ్రామం సమగ్రాభివృద్ధికి నోచుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజాసమస్యలు నివేదించిన వెంటనే సానుకూలంగా స్పందించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టినట్లు మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య అన్నారు.బ్రాహ్మణపల్లితో పాటు సమీప గ్రామాల రైతులు, విద్యుత్ వినియోగదారుల ఇబ్బందులను గుర్తించి స్థానికంగా 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం మంజూరుకాబడి యేండ్లు గడుస్తున్నా గత ప్రభుత్వ హాయంలో కేవలం శంఖుస్థాపనచేసి వదిలేయడమే ఇందుకు నిదర్శనమని, కాని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ద్వారా ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి బ్రాహ్మణపల్లి గ్రామస్తుల ఇబ్బందులను వివరించిన వెంటనే స్పందించి బ్రాహ్మణపల్లిలో ఎమ్ఎన్ఆర్ఈజిఎస్ నిధులు 10లక్షల రూపాయలతో రెండు సిసిరోడ్లు మంజూరుచేశారని, అంతేగాకుండ ఆర్కపల్లి - బ్రాహ్మణపల్లి గ్రామాల మధ్య యేండ్ల కాలంగా వాగుపై అపరిష్కృతంగా ఉన్న వంతెన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపినట్లు మాజీ సర్పంచ్ వివరించారు. ఈమేరకు బ్రాహ్మణపల్లి యువజన కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు రాజమోని అంజీయాదవ్‌తో కలిసి మంగళవారం మాజీ సర్పంచ్ లక్ష్మయ్య మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రజలకు మేలుచేయాలన్న తపన ఉన్న ప్రజాప్రతినిధులు గత ఎమ్మెల్యే, ప్రభుత్వ ఉదాసీనత మూలంగా విసిగిపోయి నిరుత్సాహానికి గురైనట్లు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి సర్పంచ్‌గా తాను పాలకవర్గసభ్యులతో కలిసి అనేక అభివృద్ధి పనులు చేపట్టినప్పటికి అందుకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండ వేదించిన ఘనత గత పాలకులదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ పధకాలు రూపొందించి పకడ్బందీగా అమలుచేస్తుందని, గత పాలకుల వివక్షతో నష్టపోయిన ప్రజాప్రతినిధులను నేటి ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లి గ్రామాభివృద్ధికి 10లక్షల రూపాయలతో సిసిరోడ్లు మంజూరుచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కృషిచేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిలకు ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా లక్ష్మయ్య వివరించారు.

# ఐదేళ్లలోపు చిన్నారులకు విటమిన్-ఏ ద్రావణం వేయించాలి

**-విటమిన్-ఏతో కంటి చూపు మెరుగు**

**-చేవెళ్ల ఆర్డీవో సాయిరాం -ఈనెల 13 నుంచి 18వరకు విటమిన్-ఏ ద్రవణం పంపిణీ**

**జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 13) ః 9నెలల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు విటమిన్-ఏ చుక్కల మందు వేయించాలని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం ఉపవైద్యాధికారి దామోదర్‌తో కలిసి విటమిన్ ఏ చుక్కల మందును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆర్డీవో సాయిరాం మాట్లాడుతూ.... విటమిన్-ఏ వేయించడం వల్ల పిల్లల కంటి చూపు మెరుగుపడుతుందన్నారు. కంటిచూపు దెబ్బతినకుండా ఉండడానికి విటమిన్-ఏ చుక్కల మందు వేయించాలని సూచించారు. పిల్లలకు తినిపించే ఆహారంలో విటమిన్-ఏ తక్కువగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లా ఉపవైద్యాధికారి దామోదర్ మాట్లాడుతూ.... చిన్నారులకు విటమిన్-ఏ మందు వేయడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు. విటమిన్-ఏ లోపం కారణంగా రేచీకటి సమస్య వచ్చే ప్రమాదం ఉందని, విటమిన్ ఏ లోపం తీవ్రంగా ఉంటే రెటీనా, కార్నియా దెబ్బతింటుందన్నారు. చిన్నారుల్లో విటమిన్-ఏ లోపం ఉంటే ఎదుగుదల సరిగ్గా ఉండదని, చిన్నారులు కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈనెల 13 నుంచి 18వరకు విటమిన్-ఏ చుక్కల మందు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, సంతోషమయూరి, ఎంఎల్‌పీ డాక్టర్ వేదశ్రీ, ఎన్‌పీహెచ్‌ఏ స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు ప్రవీణ, ఉమారాణి, ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

# మాడ్గుల స్వయంభు శివాలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**భక్తులంతా తరలివచ్చి వి.యవంతం చేయాలి : ఆలయకమిటి చైర్మన్ సూధిని పద్మారెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): మాడ్గుల మండల కేంద్రం సమీపంలోని పెద్ద మాడ్గుల స్వయంభు శివాలయంలో బుధవారం ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లుగావించినట్లు ఆలయకమిటి చైర్మన్ సూధిని పద్మారెడ్డి తెలిపారు. గ్రామస్థులు, దాతల సహకారంతో పునఃనిర్మితమైన స్వామి వారి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు, హోమం అనంతరం అలంకరణ దర్శన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 12గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణతో పాటు సాయంత్రం 5గంటలకు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శివపార్వతుల శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆలయకమిటి చైర్మన్ పద్మారెడ్డి వివరించారు. ఆల య ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు భక్తులంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ద్వితీయ వార్షికోత్సవ వివరాలను మంగళవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.



# మున్సిపల్ కమిషనర్‌కు వీడ్కోలు



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః మణికొండ మున్సిపల్‌లోని ప్రజలకు సేవలందించిన మున్సిపల్ కమిషనర్ ఫాల్గుణకుమార్ బదీలిపై వె ళ్తున్న సందర్భంగా మంగళవారం మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్స్, కో అప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది అందరు కలిసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ. దివ్యజ్యోతి, మున్సిపల్ మేనేజర్ బిఎన్‌కె రమేష్, ఎఈ సాయి మౌనికతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యానికి ప్రత్యేక దృష్టి : కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13) : చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి తీసుకుంటున్నామని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ పిల్లలకు విటమిన్ ఏ చుక్కలు వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో విటమిన్ల లోపాలతో చిన్నారులు పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో విజయకేతన ఎగరేసిన స్పేస్ విద్యార్థులు

**- 50 శాతం స్పేస్ కాలేజీ విద్యార్థుల ఉత్తీర్ణత**

**- ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన కళాశాల యజమాన్యం**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 13); బాలాపూర్ చౌరస్తాలో ఉన్న స్పేస్ జూనియర్ కళాశాల జేఈఈ మెయిన్స్ లో విజయకేతనం ఎగర వేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో ఉన్న స్పేస్ జూనియర్ కళాశాల నందు యజమాన్యం విలేకరుల సమావేశం నిర్వహించి తమ కళాశాల జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్ లో 30 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 50 శాతం స్పేస్ కాలేజీ విద్యార్థులకే రావడం గర్వకారణంగా ఉందిని స్పేస్ కాలేజీ కరస్పాండెంట్ సాయి కృష్ణ పేర్కొన్నారు. అందులో ముగ్గురికి ర్యాంక్స్ ఇస్లావత్ సురేష్ కి 90 శాతం , దివ్యశ్రీ కి 89 శాతం, రక్షితి కి 85 శాతం మిగిలిన విద్యార్థులందరికీ 75 నుండి 64 శాతం వరకు సాధించారు. కాలేజీ డైరెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కాలేజీ మేనేజ్మెంట్ శివప్రసాద్ అశోక్ కుమారులు ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని కొనియాడారు. సాయి కృష్ణ మాట్లాడుతూ... స్పేస్ కాలేజీ నిబిడీకృతమైన ఉత్సాహంతో, నాణ్యమైన విద్యను అందిస్తూ పలువురు ప్రశంసలు పొందుతుందని ఈ కళాశాల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు పొందడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు, లెక్చరర్లు, విద్యార్థి తల్లిదండ్రులు కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మినీ హజ్ హౌస్, షాదీఖానా నిర్మాణం, దర్గా అభివృద్ధికి వినతి



'కడా' ప్రత్యేకాధికారికి వినతి పత్రం ఇస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): కొడంగల్‌లో మినీ హజ్ హౌస్, నూతన షాదీఖానా నిర్మాణం, పట్టణ శివారులోని కోస్గి రోడ్డులో ఎంతో చరిత్ర కలిగిన పహాడి షరీఫ్ దర్గా అభివృద్ధికి నిధులు కేటాయించాలని మైనారిటీ నాయకులు కోరారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డికి మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో కొడంగల్‌లో మినీ హజ్ హస్, నూతన షాదీఖానా భవన నిర్మాణంతో పాటు ఎంతో చరిత్ర కలిగిన పహడి షరీఫ్ దర్గాకు రోడ్డు సౌకర్యం తదితర సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్, మైనారిటీ నాయకులు ఎండీ.షాకీర్‌ఖాద్రీ, సయ్యద్ అశ్వాక్, హమీద్‌అలీ, ఎండీ.రహీమ్, హాఫీజ్ అబ్దుల్ కరీం, ఎండీ.ఖాసీం, రుక్మోద్దీన్, సయ్యద్ ఇసాక్‌పాష, షేక్ సాబేర్, ఎంఎ.కరీం, ఎండీ.ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుదాం.. అభివృద్ధి సాధించుకుందాం...

● బిజెపి పార్లమెంట్ అభ్యర్థికొండా విశ్వేశ్వర్ రెడ్డి



ప్రకృతిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః ప్రకృతిని కాపాడుదాం అభివృద్ధి సాధించుకుందాం అని బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. దోమ మండల కేంద్రంలో బిజెపి దోమ మండల పార్టీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సంతలో పర్యటిస్తూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన మును ముందు ప్రకృతిలో జరిగే నష్టాలను ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ రహిత బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ ప్రధాన కార్యదర్శి మలేష్, కార్యదర్శి నర్సిములు, నాయకులు బందయ్య, ఆంజనేయులు, నాగేంద్రం, మల్లేశం ,నిరంజన్, రమేష్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చలో నల్గొండకు తరలిన తెరాస నాయకులు

ప్రత్యేక బస్సుల్లో బయలుదేరిన కోట్పల్లి నాయకులు



నల్గొండ సభకు బయలుదేరిన కోటపల్లి టీఆర్ఎస్ పార్టీ నాయకులు.

కోటపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణే తెరాస పార్టీ లక్ష్యమని తాండూరు నియోజకవర్గ నాయకులు అన్నారు. కృష్ణా జలాల విషయమై నల్గొండలో నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు కోట్పల్లి నుంచి భారీ ఎత్తున తరలి వెళ్లారు. మన నీళ్లు మనకే కావాలి, ప్రాజెక్టులపై ఇతరుల పెత్తనమేందని చేపట్టిన కార్యక్రమానికి తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశాలతో తాండూరు నియోజకవర్గంలోని కోటపల్లి,హిందోల్, ఓగులాపూర్,బుగ్గాపురం, లింగంపల్లి, వికారాబాద్ నియోజకవర్గ నుంచి మరి కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయా ప్రాంతాల నుంచి ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్లారు.

## గ్రామంలో ప్రతి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తాం..

● పిఎస్‌పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్



వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తున్న రాఘవేందర్ గౌడ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః గ్రామంలో ఉన్న ప్రతి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తామని పి ఎస్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన మిద్దె వెంకటయ్య కూతురు వివాహానికి గ్రామం కోసం మేము సైతం అనే నినాదంతో వివాహానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ.. వివాహం చేసుకోబోయే ప్రతి ఆడబిడ్డకు తన వంతు ఆర్థిక సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిపిరి రాములు, బిజారం రామచంద్రయ్య, ల్యాగాల చంద్రయ్య, హనుమయ్య, ఆంజనేయులు, రాము, కొండ నర్సింలు, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభకు తరలిన తాండూరు శ్రేణులు

మాజీ ఎమ్మెల్యే పైలెట్ ఆదేశాలతో వెళ్లిన నేతలు



నల్గొండకు తరలి వెళ్లిన దృశ్యం.

తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః నల్గొండ లో మంగళవారం నాడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభకు తాండూరు నియోజక వర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు భారీగా తరలి వెళ్లారు. తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు నేతలు, కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలల్లో, ఇతర వాహనాలలో తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం కృష్ణా జలాలను కేంద్రానికి అప్పగించడం పై బీఆర్ఎస్ పార్టీ ఆందోళనకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ భారీ బహిరంగ సభకు తాండూరు పట్టణం తోపాటు నియోజకవర్గం లోని తాండూరు,పెద్దేముల్,బషీరాబాద్,యాలాల, కోట్ పల్లి,మండలాలకు చెందిన నేతలు భారీగా తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు పట్లోళ్ల నర్సింహులు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి,సాయిరెడ్డి, ఉమాశంకర్,వసంత్ కుమార్,రామలింగ రెడ్డి,రాజప్ప గౌడ్, వీరేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఆడబిడ్డల వివాహానికి అండగా ఉంటాం..

● మాజీ సర్పంచ్ శాంతి తులసీరామ్



వివాహ కానుక అందిస్తున్న శాంతి తులసీరామ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః ఆడబిడ్డల వివాహానికి అండగా ఉంటామని పటేల్ చెరువు తండా మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని పటేల్ చెరువు తండ అనుబంధ గ్రామమైన పొట్టి గడ్డ తండాలో విస్లావత్ మారుని, చందర్ నాయక్ ప్రథమ పుత్రిక వనిత (అనిత) వివాహ వేడుకకు పెళ్లి కానుకగా క్వింటాల్ సోనా బియ్యం, 15 కేజీల ఉంచి నూనె అందడం జరిగింది. ఈ సందర్భంగా శాంతి తులసి రామ్ మాట్లాడుతూ.. పదవిలో ఉన్నప్పుడు ఎలాగైతే ఈ కానుక అమలు చేయడం జరిగిందో ఇప్పుడు అదే విధంగా అందరికీ సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మాజీ ఉప సర్పంచ్ రాజు, పొట్టి గడ్డ తండా మాజీ వార్డ్ మెంబర్ లక్ష్మి రాము మంచి కుంట తండా వార్డ్ సభ్యులు ఉమ్లా నాయక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాము నాయక్, గ్రామస్తులు గంగియా నాయక్, కిషన్ నాయక్, శ్రీను నాయక్, బోడియా నాయక్, మాణిక్ పవర్, లక్ష్మణ్, హరిచందర్, గోపాల్, మోహన్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## చలో నల్గొండ సభకు బీఆర్ఎస్ నేతలు



నల్గొండ సభకు తరలి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నల్లగొండ జిల్లాలో నిర్వహిస్తున్న మన నీళ్లు మన హక్కు బహిరంగ సభకు కుల్కచర్ల మండలం నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లారు.

## అయోధ్యలో శ్రీ బాల రాముడి విగ్రహాన్ని దర్శించుకున్న మండల బిజెపి నాయకులు



అయోధ్యలో బీజేపి నాయకులు

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13)ః అయోధ్యలో శ్రీ బాల రాముడి విగ్రహాన్ని మండల బిజెపి నాయకులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దోమ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు దోమ మండల మత్స్యకార సెల్ కన్వీనర్ కేశవులు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చలో నల్గొండ సభకు పెద్ద ఎత్తున బయలుదేరిన నాయకులు



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13)ః
చలో నల్లగొండ సభకు దోమ మండల కేంద్రము నుండి బస్సులో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో దోమ మండల సర్పంచుల సంఘం అద్యక్షులు కె.రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, ఉటుపల్లి, పాలేపల్లి గ్రామాల సర్పంచ్లు,మాజీ కో ఆప్షన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, దోమ వార్డ్ సభ్యులు, తెరాసా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## దేవాలయంలో చోరీ: కేసు నమోదు



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13)ః మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో అర్ధరాత్రి వీరభద్రేశ్వర స్వామి టెంపుల్‌లో రాథోడ్ సంతోష్ నాయక్ తండ్రి శంకర్ నాయక్ (24)వివిధ వస్తువులు దొంగలించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఇతను మిట్టబాసుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.

# మురుగునీరుకు పరిష్కార దిశగా చర్యలు : ఛైర్మన్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13): తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల రెండో వార్డులో ఉన్న చెరువులో కలుస్తున్నటువంటి మురుగునీరుకు పరిష్కారం చూపించే విధంగా చర్యలు చేపడుతున్నామని ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రావిరాల లోని రెండో వార్డులో ఉన్న చెరువు వద్ద మురుగునీరు కలుస్తుందని అదేవిధంగా మంఖాల్ తుక్కుగూడ సర్దార్ నగర్ గ్రామాల నుండి కూడా చెరువులోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరుతుందని,ఈ సమస్యకు ఎస్టిపి సిస్టం తీసుకువచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకు వెళ్ళేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఛైర్మన్ తెలిపారు అదేవిధంగా గ్రామంలోని ప్రజలు చెరువు వద్ద చెత్త వెయ్యకూడదని ఒకవేళ వేసిన వారిపైన మున్సిపల్ చర్యలు తప్పవని హెచ్చరించారు అదేవిధంగా మున్సిపల్ ప్రజలు అభివృద్ధికి తోడ్పడే విధంగా బాధ్యతాయుతంగా నడవాలని తెలిపారు.

# పరుగుల రాణి మైలవరపు భవానీని అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఆరెమైసమ్మ ప్రాంతానికి సీబీఐటీ కళాశాలలో పని చేస్తున్న మైలవరపు భవానీని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సన్మానించారు. ఈ నెల ఫిబ్రవరి 8 వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు జరిగిన 5 వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో రెండు కాంస్య పతకాలను సాధించినందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అభినందనలు తెలిపారు. యాభై సంవత్సరాల వయస్సులో భవాని ఇంత ఉత్సాహంగా పరుగు పందెంలో పాల్గొనడం యువతకు ఎంతో ఆదర్శమన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలీలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో జరిగిన 10 వేల మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంలో భవాని పతకాలు సాధించిందని గుర్తు చేశారు.

# అవినీతి అధికారులను ఉపేక్షించం

**–మహేశ్వరం ఎమ్మార్వోపై బదిలీ వేటుప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్‌కు అనుమతించిన ఎమ్మార్వో – రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఎమ్మార్వోపై ఫిర్యాదు – బదిలీ**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13): అధికారులు వృత్తిధర్మాన్ని మరిచి అవినీతి, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలో అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ కు అనుమతి వచ్చేలా నిబంధనలు తుంగలో తొక్కిన ఎమ్మార్వో ఎండీ మహామూద్ అలీని హెచ్‌ఎంఆర్‌ఎల్ కు బదిలీ చేశారు.రెండ్రోజుల క్రితం కేఎల్‌ఆర్ కు బాధితులు ఫిర్యాదు చేయటంతో వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె. శశాంక దృష్టికి తీసుకెళ్లారు కేఎల్‌ఆర్. చేవెళ్ల పార్లమెంట్ మహేశ్వరం నియోజకవర్గంలో అధికారులు ఎవరైనా అవినీతి, అక్రమాలు, కబ్జాలకు పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపేక్షించబోమని హెచ్చరించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

మాజీ సీఎం కేసిఆర్ వ్యాఖ్యలపై కెఎల్‌ఆర్ ఆగ్రహం

ఉద్యమ సభ నల్గొండలో కేసిఆర్ ఎందుకు పెట్టారుతెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు బీఆర్ఎస్ కుట్రకృష్ణా జలాలు వాటా కోసం ట్రైబ్యునల్ మీటింగ్స్ వెళ్లని నాటి కేసీఆర్ సర్కార్. ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతున్నారు. పదేళ్లు ఏం చేశారు. ఫామ్ హౌస్‌లో పడుకున్నారా,కాళేశ్వరం కట్టి లక్షన్నర కోట్లు వృధా చేసి కృష్ణా, గోదావరి జలాల వాటాను ఆంధ్రకు కట్టబెట్టి ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ పై పిట్టలదొర సర్కస్ మాటలు ఇప్పుడు జనం నమ్మే స్థితిలో లేరని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల కోసం కేసీఆర్ జిమ్మిక్కులు సభలుప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టుకు మంగళం పాడి రంగారెడ్డి జిల్లాను ఏడారి చేశారని,.బీఆర్ఎస్ గల్లీలో లేదు ఢిల్లీలో లేదని ఎంపీ ఎన్నికలతో కారు షెడ్డుకు పోవటం ఖాయామని తెలిపారు.

**మణికొండలో వ్యాలి ఓక్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం..**




మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): 2024 లో జాతీయ స్థాయిలో జరిగిన ఐఐటి జెఈఈ మెయిన్ పరిక్షా ఫలితాలలో వ్యాలి ఓక్ జూనియర్ కళాశాల విద్యార్థి రాజా హర్షిత్‌రెడ్డి (240310018808) 99.917శాతం సాధించి మరియు మ్యాథమ్యాటిక్స్‌లో 100 శాతం సాధించి కళాశాలకు తిరుగులేని విజయం అందించాడని కళాశాల డైరెక్టర్స్ జి.జగన్‌రావు, డా. ఎన్.శ్రీనివాసరావు, కె.వి.సుబ్బారావు, ఎన్.వంశీధర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వ్యాలి ఓక్ జూనియర్ కళాశాల నుండి 250 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా వారిలో 50 మందికి పైగా విద్యార్థులు 90శాతం పైగా మార్కులు సాధించడం గొప్పవిషయం అన్నారు. కళాశాల స్థాపించిన కొద్ది కాలంలోని తిరుగులేని మణిహారంగా విరాజిల్లుతున్న మా కళాశాల, ముందు ముందు ఎన్నో అద్భుతాలు సాధిస్తుందని, విద్యార్థులకు సహకరిస్తున్న వారి తల్లిదండ్రులకు అభినందనలు తె లిపారు.

# కొత్తూరులో బాలుడి అధృశ్యం – కేసు నమోదు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): కొత్తూర్ మండల కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం బిక్షాటన చేసే మహిళ 11యేండ్ల కుమారుడు అధృశ్యానికి గురైనట్లు కొత్తూర్ ఎస్.ఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కొత్తూరు మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న బావార్చి హోటల్ సమీపంలో భిక్షాటన చేస్తున్న వానరాసి మనీలా అనే మహిళ తన కూతురు, కుమారుడు వికాస్ (11)తో కలిసి భిక్షాటన చేస్తూ అలసిపోయి రహదారి పక్కనే ఉన్న వేప చెట్టు కింద నిద్రిస్తున్న సమయంలో వికాస్ కనిపించకుండ పోయినట్లు తెలిపారు. నిద్ర నుండి లేచి చూసిన మహిళ తన కుమారుడి గురించి కూతురును అడుగడంతో తనకు తెలియదని,తానుకూడ నిద్రపోయినట్లు తెలుపడంతో తన కుమారుడి అధృశ్యంపై మనీలా కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్.ఐ వివరించారు. ఈమేరకు ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**రాష్ట్రస్థాయి సైన్స్ పోటీల్లో ప్రతిభచాటిన ఇర్విన్ మాజీ సర్పంచ్ తనయుడు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్ ద్వితీయ కుమారుడు రాజమోని చరణ్‌తేజ యాదవ్ స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఇప్పటికే మండల, జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలతో పాటు వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభను చాటిన చరణ్‌తేజ తెలంగాణ జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో జనగాంలో ఈనెల 9, 10,11 తేదిలలో నిర్వహించిన చెకుముకి రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలలో చరణ్‌తేజ యాదవ్, సహచర విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుని నిట్ ప్రొఫెసర్ ఎ. రాంచంద్రయ్య చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని సొంతం చేసుకొని ఇర్విన్ జడ్‌పిహెచ్‌ఎస్ ఖ్యాతిని తెలంగాణ నలుమూలలా చాటిన చరణ్‌తేజ యాదవ్‌తో పాటు సహచర విద్యార్థులైన జునైద్, శ్రోహిత్, అపాన్‌లను పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులే కాకుండ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, పాలకవర్గసభ్యులు, నాయకులు అభినందించి ప్రశంసించారు.

# నల్గొండ సభకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): నల్గొండ సభలో పాల్గొన్న మహేశ్వరం నియోజవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పాటు తుక్కుగూడ మున్సిపాలిటీ బిఆర్ఎస్ మున్సిపాలిటీ యూత్ నాయకులు సామేల్ రాజ్ ,నాయకలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపుమేరకు చలో నల్లగొండ**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 13); రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పిలుపుమేరకు బడంగ్పేట్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ సభకు భారీ ఎత్తున కదలి వెళ్లారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ.... మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చలో నల్లగొండ భారీ బహిరంగ సభ కార్యక్రమంలో పాల్గొన్నందుకు పెద్ద ఎత్తున తరలి వెళ్ళినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద బావి ఆనంద్ రెడ్డి, సం రెడ్డి వెంకట్ రెడ్డి, బోయ పల్లి శేఖర్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి పెద్ద బావి మహేందర్ రెడ్డి, చిత్రం సాయి, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు కదిలి వెళ్లారు.

# ఘనంగా గ్యార నర్సింహ 5వ వర్ధంతి వేడుకలు

★ ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 13) : మండలంలోని చెన్నారెడ్డి గూడలో మంగళవారం గ్యార నర్సింహ 5వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపానికి పిఏసిఎస్ డైరెక్టర్ జనిగే వెంకటేష్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. పేదల ప్రజల కోసం, వారి హక్కుల కోసం గ్యార నర్సింహ చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. నివాళులర్పించిన వారిలోతాజా మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ పరమేష్, మాజీ ఎంపీటీసీ లాలు, మాజీ సర్పంచ్ లాలు, గ్రామస్థులు వెంకటేష్,తరాములు, శ్రీశైలం, ఎల్లమ్మ, రాజు, భాస్కర్, దేవేందర్, యాదయ్య, శ్రీను,కిషన్ ఉన్నారు.

# పోచారం మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా నిరంతర కృషి

## చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



నారపల్లి బాబా నగర్ కాలనీలో సిసి రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13) : మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషిచేసి అన్ని రంగాలలో అభివృద్ధి పరచి ఆదర్శంగా నిలపటమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప 6వ వార్డు పరిధిలో మున్సిపాలిటీ సాధారణ నిధులు 10లక్షలతో సిసి రోడ్డు, అన్నోజిగూడ 11వ వార్డు పరిధిలో 20లక్షలతో భూగర్భ డ్రైనేజీ, నారపల్లి 15వ వార్డు పరిధిలోని బాబా నగర్, బృందావన్ కాలనీ, గణేష్ నగర్ కాలనీలో 30లక్షల నిధులతో సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు, 16వ వార్డు పరిధిలో 10లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు, 17వ వార్డులో 10లక్షల నిధులతో సిసి రోడ్డు, 18వ వార్డులో 10లక్షల నిధులతో సిసి రోడ్డు పనులకు మంగళవారం కమిషనర్ వేమన్ రెడ్డితో కలసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ సాధారణ నిధులు దాదాపు 1కోటి 25లక్షలతో సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగిందని, నాలుగేళ్ళలో మున్సిపాలిటీని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించామని గుర్తు చేశారు. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కౌన్సిల్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. మున్సిపాలిటీలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్ద పీటవేస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, భైర హిమ, నల్లవెల్లి లక్ష్మి, అబ్బవతి సరిత, సుర్వి సుధాలక్ష్మి, మోటుపల్లి పోచమ్మ, సామల శ్రీలత, బద్దం మమత, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలీ, మున్సిపాలిటీ ఏఈ నరేష్ కుమార్, మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు అబ్బవతి నరసింహ, బద్దం జగన్ మోహన్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, అబ్బవతి స్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, మున్సిపాలిటీ సిబ్బంది, ఆయా కాలనీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోచారం 18వ వార్డు పరిధిలో సిసి రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# హత్య యత్నానికి పాల్పడిన నిందితుడి రిమాండ్

### - గొడ్డలి స్వాధీనం



అత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు చామకూర ప్రతాప్.

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 13) : భార్య కోడల్ని గొడ్డలితో నరికి హత్య చేసేందుకు యత్నించి పరారీ లో ఉన్న ఓ నిందితున్ని పోచారం ఐటీ కారిడార్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోచారం ఐటీసీ ఇన్ స్పెక్టర్ బి. రాజు వర్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పోచారం మున్సిపాలిటీ అన్నానగర్‌లో నివాసం ఉంటున్న చామకూర ప్రతాప్(54) వ్యవసాయంతో పాటు మేస్త్రి పనులు చేస్తుంటాడు. వచ్చిన ఆదాయాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా జల్సాలు చేసేవాడు. 2017లో వచ్చిన ఆదాయాన్ని కుటుంబ అవసరాల నిమిత్తం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించిన భార్య ప్రమీలను ఇనుపరాడుతూ కొట్టి గాయపరిచాడు. అతనిపై ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్‌లో అప్పుడు కేసు నమోదు అయింది. 2019లో జరిగిన కొడుకు పెండ్లిని వ్యతిరేకించి అడ్డుకున్నాడు. భార్య సోదరుని కూతురు తో వివాహం జరిపించడంతో కక్ష పెంచుకున్నాడు. పై విషయాలను దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం డిసెంబర్ 20న గొడ్డలి తీసుకొని భార్య ప్రమీల తలపై నరికి గాయపరిచాడు. అడ్డువచ్చిన కోడలు కళ్యాణిని గాయపరిచి పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోచారం ఐటీసీ పోలీసులు నిందితుడు కోసం గాలింపు చేపట్టారు. మంగళవారం ఉదయం అన్నోజిగూడ బస్ స్టాప్ వద్ద ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై నాగార్జున రెడ్డి, కానిస్టేబుల్ యాదగిరి లు నిందితుడు ప్రతాప్ ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు చెప్పారు.

# నవాబుపేట్ మండలంపై చిన్న చూపేల సారూ...

**ఎన్ఆర్ఈజీఎస్ నిధులు నవాబుపేట్ మండలానికి ఉండవా  నవాబుపేట మండలం వికారాబాద్ జిల్లాలో లేదా?**

నవాబుపేట్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి13)ః గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు కేటాయిస్తుంటే ఆ నిధులు గ్రామాలకు ఇవ్వడంలో మాత్రం జిల్లా అధికారులు భేదం చూపిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్ఆర్ఈజీఎస్ కింద వికారాబాద్ జిల్లాకు రూ.5903 కోట్ల రాగా అందులో ఒక్క రూపాయి కూడా నవాబుపేట మండలానికి కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని అధికారులపై విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి. ఉపాధి హామీ పనులు నవాబ్ పేట్ మండలంలో చేయడం లేదా...?? గ్రామాలలో సిసి రోడ్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్న వాటిల్లో కూడా జిల్లా అధికారులు వివక్ష చూపుతుంటే ఇంకా గ్రామాలు ఏ రకంగా అభివృద్ధి చెందుతాయని ఈ విషయం తెలిసిన నవాబ్ పేట్ మండల ప్రజలు అనుకుంటున్నారు. అసలు నిధులు కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటో అని అటు బిఆర్ ఎస్ నాయకులు,ఇటు కాంగ్రెస్ నాయకులే కాకుండా స్థానిక మండల అధికారులు కూడా ఆశ్చర్యానికి గురైనట్లు తెలుస్తుంది.

**CC ROADS & SIDE DRAINS WORKS SANCTIONED UNDER MGNREGS IN VIKARABAD DISTRICT (2023-24)**

| Sl.No | Name of the Constituency | Name of the Mandal | Name of the work | No.of works | Est.Cost Rs.in lakhs |
|---|---|---|---|---|---|
| 1 | Vikarabad | Mominpet | Laying of CC Roads | 41 | 300.00 |
| 2 | | Dharur | Laying of CC Roads | 48 | 250.00 |
| 3 | | Vikarabad | Laying of CC Roads | 33 | 300.00 |
| 4 | | Marpally | Laying of CC Roads | 30 | 263.00 |
| 5 | | Bantaram | Laying of CC Roads | 30 | 285.00 |
| 6 | | Kotepally | Laying of CC Roads | 24 | 200.00 |
| | Sub Total | | | 206 | 1598.00 |
| 7 | Tandur | Tandur | Laying of CC Roads & construction of side drains | 52 | 300.00 |
| 8 | | Yalal | Laying of CC Roads | 57 | 300.00 |
| 9 | | Peddemul | Laying of CC Roads & construction of side drains | 53 | 300.00 |
| 10 | | Kotepally | Laying of CC Roads & construction of side drains | 15 | 100.00 |
| 11 | | Basheerabad | Laying of CC Roads | 46 | 300.00 |
| | Sub Total | | | 223 | 1300.00 |
| 12 | Pargi | Pargi | Laying of CC Roads | 46 | 220.00 |
| 13 | | Pudur | Laying of CC Roads | 51 | 250.00 |
| 14 | | Doma | Laying of CC Roads | 52 | 253.00 |
| 15 | | Kulkacherla | Laying of CC Roads | 44 | 209.00 |
| 16 | | Chowdapur | Laying of CC Roads | 16 | 73.00 |
| | Sub Total | | | 209 | 1005.00 |
| 17 | Kodangal | Bomraspet | Laying of CC Roads | 55 | 720.00 |
| 18 | | Doultabad | Laying of CC Roads | 36 | 605.00 |
| 19 | | Kodangal | Laying of CC Roads | 37 | 675.00 |
| | Sub Total | | | 128 | 2000.00 |
| | Grand Total | | | 766 | 5903.00 |

# "టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష తేదీలు ఖరారు"

### జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి,13): టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష తేదీలు ఖరారయ్యాయని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ.విజయ కుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం నాడుటెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు డ్రాయింగ్ లోయర్ గ్రేడ్ అండ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షలు మరియు టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షలు ఫిబ్రవరి 24 వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు జరుగునని ఆమె తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 4 గంటల 30 నిమిషాల వరకు జరుగునని, మరియు టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షలు ఫిబ్రవరి 24వ తేదీ నుండి 27 వ తేదీ వరకు ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మరియు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగునని పేర్కొన్నారు. అలాగే పై పరీక్షల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ తమ హాల్టికెట్లను WWW.bse.telangana,gov.in ద్వారా డౌన్లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కాగలరు జిల్లా విద్యా శాఖ అధికారిణి విజయ కుమారి తెలిపారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం జరిగింది. మంగళవారం మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామానికి చెందిన వల్లపు మైసూరి- శాంత దంపతులు, వి. సాయిరాం, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. అలాగే శామీర్ పేట గ్రామానికి చెందిన కమ్మరి రాజులు-లక్ష్మీదంప తులు రూ. 1020లు అన్నదానంకు అందజే శారు. ఉమ్మడి శామీర్ పేట మండలం కు చెందిన భక్తులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.



# రేపు జాబ్ మేళా

### ★ జిల్లా ఉపాధి కల్పనాధికారి షేక్ అబ్దుల్ సుభాన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13)ః ఈ నెల 15న ఉదయం 10:30 గంటలకు వికారాబాద్ పట్టణంలో నిరుద్యోగ యువతకు ఫార్మసీ రంగంలో ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి షేక్ అబ్దుల్ సుభాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం వద్ద అపోలో ఫార్మసీ ప్రైవేట్ కంపెనీ ఆధ్వర్యంలో సుమారు 150 ఫార్మసీ ఉద్యోగాల కొరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థులను కంపెనీ నిర్వాహకులు జాబ్ మేళా ద్వారా ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఫార్మసిస్టులు, ఫార్మసి అసిస్టెంట్లు, అసిస్టెంట్లు, ట్రైనీల పోస్టులకు కనీస విద్యార్హతలు బి - ఫార్మసీ, యం - ఫార్మసీ లతో పాటు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు గల యువతి యువకులు ఈనెల15 ( గురువారం) నిర్వహించు జాబ్ మేళాకు యువత అధిక సంఖ్యలో పాల్గొని తగిన ఉపాధి అవకాశాలు పొందాలని ఆయన కోరారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు శ్రీ. మియా సాబ్ 9676047444 నకు సంప్రదించవచ్చును.

# తడి పొడి చెత్తను ఇంటి వద్దనే వేరు చేయాలి

**పీర్జాదిగూడ సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కును సందర్శించిన కలెక్టర్**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కులో వ్యర్థాలతో తయారు చేసిన బ్రికెట్ పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కును మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఐఎఎస్, నగర పాలక సంస్థ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కమిషనర్ ఇస్లావత్ నమ్యా నాయక్‌లు కలిసి సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కును సందర్శించారు. నగర పరిధిలో తడి, పోడి, హానికారక చెత్తను ఇండ్ల వద్దనే వేరు చేసి సేకరించడంతో పాటు సేకరించిన చెత్తలో తడిచెత్త నుండి సేంద్రీయ ఎరువును, పొడిచెత్తను రీసైక్లింగ్ ద్వారా తిరిగి వినియోగించుకునే విధానాన్ని, హానికారక చెత్తను క్షేత్రస్థాయిలో వేరు చేయడం, వెల్త్ ఫ్రం వేస్ట్, పాస్టిక్ నివారణ, బర్తన్ బ్యాంక్ మొదలైన అంశాలపట్ల నగర ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని కలెక్టర్ గౌతమ్ కి నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి వివరించారు. డంపింగ్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన బ్రికెట్, స్క్వీజింగ్ మిషీన్ల విధానం ఇతర మున్సిపాలిటీలు కూడా అనుసరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి తహసీల్దార్ హసీనా,మేనేజర్ జ్యోతి, ఏఈ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ బహిరంగసభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

- బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రత్యేక వాహనాల్లో తరలిని పార్టీ నాయకులు, కార్యకర్తలు



బహిరంగసభకు తరలుతున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): భారత రాష్ట్రసమితి జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్య అతిధిగా హాజరయ్యే నల్లగొండ బహిరంగసభకు మంగళవారం మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ మాడ్గుల మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులంతా కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా సమకూర్చుకున్న ఆర్టీసి బస్సులు, వాహనాల్లో నల్లగొండకు తరలివెళ్ళారు. బహిరంగసభకు తరలినవారిలో సుద్ధపల్లి ఎంపిటిసి గ్యార వెంకటయ్య, బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు గౌని లాలయ్యగౌడ్, నాగిల్ల మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు ఉడుతల చలమందగౌడ్, బిఆర్ఎస్, అనుబంధ కమిటిల నాయకులు సి.హెచ్. అనిల్‌జీ, తిరుపతయ్య, చెన్నకేశవులు, గోరంట్ల మల్లేష్‌యాదవ్, లక్ష్మణ్, కలకొండ వీరయ్య తదితరులు ఉన్నారు.

# చలో నల్లగొండ సభకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేనులు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు మేరకు చలో నల్గొండ బహిరంగ సభకి మంగళవారం పీర్జాదిగూడ నగర పాలక సంస్థ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. నదీజలాలపైన కేంద్రం పెత్తనానికి దాసోహమన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైకరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ నల్లగొండలో నిర్వహింస్తున్న బారీ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. కార్పోరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళలు, నాయకులు తదితరులు బహిరంగ సభకి బయలు దేరారు.



# పోస్టుమార్టం గది ఉన్నా.. ఇతర ప్రాంతాలకు తరలింపు

**ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్**



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): కొడంగల్ ప్రభుత్వాసుపత్రి ఆవరణలో పోస్టుమార్టం గది నిర్మాణం పూర్తయినా.. ప్రారంభానికి నోచుకోవడం లేదని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ ఆరోపించారు. నూతనంగా నిర్మించిన పోస్టుమార్టం గదిని ప్రారంభించక పోవడంతో నిరుపయోగంగా మారిందన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఇతరాత్ర సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తే వైద్య సిబ్బంది ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పోస్టుమార్టం గదిని ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యార్థులు పదిలో మంచి ఫలితాలు సాధించాలి

**– జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు**





చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 13) : విద్యార్థులు కష్టపడి చదివి పదిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని వీరయ్య గార్డెన్‌లో చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్, శంకర్‌పల్లి మండలాలోని ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పరీక్షలు సమీపిస్తున్నాయని, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. చదువు ద్వారానే పేదరికం నిర్మూలించడంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు బాగా చదివి గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని, ఏకగ్రాతతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి అక్బర్, మోటివేషన్ స్పీకర్ లక్ష్మణ, విషయ నిపుణులు అక్బర్, కల్పన, సోలోమాన్, నాగేష్‌బాబు, మహిపాల్ రెడ్డి, రియాజ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తీరిన 30 ఏళ్ల కళ..!

- గోవిందరవుపేటకు తీరిన కరెంటు సమస్య
- కాంగ్రెస్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి చొరవతో ట్రాన్స్ఫార్మర్ మంజూరు
- యాలాల అభివృద్ధిపైఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక దృష్టి
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 13): యాలాల కేంద్రంలోని అనుబంధ గ్రామం గోవిందరవుపేట గ్రామానికి 30 ఏళ్లుగా నెలకొని ఉన్న కరెంటు సమస్య పరిష్కారమైంది. గ్రామ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో కరెంటు సమస్యను స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. వెనువెంటనే గ్రామానికి ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించారు. గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి, కో ఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా,యాలాల గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయ్య, ఉపాధ్యక్షుడు గంతల మొయిజ్,చిన్న, ప్రధాన కార్యదర్శి గంతల అహ్మద్, యువజన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, నాయి, ఉపాధ్యక్షుడు. శేఖర్, నాయకులు సంకారం లాలయ్య, మౌలానా,షబ్బీర్, బోయిని అయ్యప్ప, శేఖర్, మోసీన్,నర్సింలు,ఉమేష్, తదితరుల ఆధ్వర్యంలో గ్రామంలో కరెంటు సరఫరా పనులను స్థానికంగా ఉండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి,స్థానిక నాయకుడు రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 30 ఏళ్ల కల సాకారమైనందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మహేశ్వరం ఎంపీడీవోగా శైలజ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 13): మహేశ్వరం మండలం నూతన ఎంపీడీవో శైలజ మంగళవారం మండల పరిషత్ కార్యాలయం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఎంపీడీవో నర్సింహులు వికారబాద్ బదిలి అయ్యరు. వారి స్థానంలో వికారబాద్ నుండి శైలజ మహేశ్వరంలో బాధ్యతలు స్వీకరించారు.

# కేంద్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వం రంగ సంస్థలను కాపాడాలి

## జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు దుబ్బాక రామచందర్



కందుకూరు,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): కేంద్ర ప్రభుత్వం నుండి ప్రభుత్వం రంగ సంస్థలను కాపాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రాం చందర్ అన్నారు. ప్రై వేటీకరణను నుండి రక్షించే దానికికోసం తేది 16 న తల పెట్టిన దేశ వ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ ఈనెల 16 న జరిగే గ్రామీణ బంద్ సందర్భంగా మంగళవారం ఏఐఏడబ్లూయు,ఏఐకేఎస్,సిఐటియు, ప్రజా సంఘాల అధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రంలో షాప్ టు షాపు తిరిగి కరపత్రాలు అందించారు. ఈ సంధర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బుట్టి బాలరాజ్ గార్లు మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి కార్పోరేట్ శక్తులకు అప్ప చెప్పడం కోసం పూనుకుంటే ఢిల్లీ సరిహద్దుల్లో 12 నెలలు పాటు రైతాంగం పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేయడం 600 మంది రైతులు చనీ పోయిన మొక్క వోని పోరాటంతో ప్రభుత్వం దిగివచ్చి తాత్కాలికంగా వాయిదా వేసినారని కానీ ప్రమాదం పొంచి వుందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఎరువుల ధరలు విపరీతంగా పెంచి రైతుల నడ్డి విరుస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం తీసి వేయడం కోసం చట్టంలో అనేక మార్పులు తెచ్చింది ఈ మార్పుల వలన లక్షలాది మంది కూలీలు ఈ ప్వటికి పనికి పోవడం లేదు రాబోయే రోజుల్లో కూలీలు పనికి రావడం లేదని మొత్తం చట్టన్నే తీసి వేసే ప్రయత్నం బీజేపీ చేస్తున్నదని అన్నారు. పోరాడి సాధించిన కార్మిక చట్టాలను 4 లేబర్ కొర్డులగా మార్చి కార్మికులకు వున్న హక్కులను హరిస్తుందని పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం లో పూర్తిగా విఫలం అయ్యిందన్నారు.పేదల పైనా మోయలేని భారాలు వేసి వారి బ్రతుకులతో చెలగాటం ఆడుతున్నారు. కాబట్టి బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పైన ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్ లొ అన్నిరకాల ప్రజలు కార్మికులు రైతులు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి. శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎం. యాదయ్య, ఆర్. శేఖర్, జి. సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ సభకు బయలు దేరిన బీఆర్ఎస్ శ్రేణులు



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 13): బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు నల్గొండలో నిర్వహిస్తున్నబీఆర్ఎస్ బహిరంగ సభ కోసం కందుకూరు మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లినట్టు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజు లు తెలిపారు. మంగళవారం జంగారెడ్డి మాట్లాడుతూ...కృష్ణా జలాలు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. సభకు తరలి వెళ్లిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, ఎంపీటీసీ ఇందిరదేవేందర్, సదానంద్ గౌడ్, ఆనంద్ ,ఢిల్లీ శ్రీధర్, దేశం కృష్ణారెడ్డి, నవీన్, నల్లి శ్రీధర్, పాండు నాయకులు పాల్గొన్నారు.

## ఆరుట్ల శ్రీ వేణుగోపాల స్వామి వారి ఉత్సవాలను జయప్రదం చేయాలి



మంచాల,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): శ్రీ వేణుగోపాల స్వామి వారి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీటీసీ సభ్యులు చీరాల రమేష్ ప్రజలకు పిలువునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ సభ్యులు చీరాల రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఆరుట్ల గ్రామంలో ఈనెల 22వ తేది నుండి 26వ తేదీ వరకు జరిగే వేణుగోపాల స్వామి వారి ఉత్సవాలు జరగనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా 23వ తేదీన శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణోత్సవం, 25న రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, పాక్స్ డైరెక్టర్లు జనార్దన్ రెడ్డి, పద్మ శ్రీశైలం, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాషా, గ్రామ పెద్దలు ,మాడుగుల కృాఎష్ణ ,మధుసూదన్ రెడ్డి , చిందం రఘుపతి , గుడ్డిమళ్ల చంద్రయ్య, రమణారెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చలో నల్లగొండ...

మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డితో పాటు కార్యకర్తలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13); మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి పిలుపునందుకొని మంగళవారం నాడు భారత రాష్ట్ర సమితి మీర్పేట్ అధ్యక్షులు కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లినట్లు కామేష్ రెడ్డి తెలిపారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బస్సులలో తరలి సభను విజయవంతం చేయడానికి వెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న మీర్పేట్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు బోక్క రాజేందర్ రెడ్డి, బైగళ్ల బాలమణి, శంకర్, కో ఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శీను నాయక్ సుదర్శన్ రెడ్డి వంటేరు నరసింహారెడ్డి, రమేష్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, గోపి యాదవ్, కార్యకర్తలు అభిమానులతో తరలి వెళ్లడం జరిగిందిని తెలిపారు.

## అన్ని గ్యారెంటీలను,గ్యారంటీగా అమలు చేయాలి

ఎంఎంసి కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి



బాలాపూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13); తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామని చెప్పినా అన్ని గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేసి తీరాలని మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి డిమాండ్ చేశారు. మంగళవారం నాడు విద్యుత్ శాఖ అధికారి జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ డివిజన్ లోని సిర్లా హిల్స్ కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల లోపు ఉన్నవారికి ఉచిత కరెంటు గృహ లక్ష్మీ పథకాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు... ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర వెంకటేష్, భాస్కర్ చారి, ఏ. రాజు, ఆంజనేయులు, సత్యనారాయణ,వారి, అరవింద్, సురేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చలో నల్లగొండ సభకు తరలిన జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి13):నల్గొండ లో నిర్వహించిన కేసిఆర్ భారీ బహిరంగ సభకు జల్ పల్లి మున్సిపాలిటీ నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూర్రెడ్డి సత్తిరెడ్డి, పోలేమోని నాగేష్ ముదిరాజ్ నేతృత్వంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు.

## వృద్ధుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి13):వృద్ధుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం పహాడీ షరీఫ్ గ్రామంలో ఉంటున్న షహీన్ బేగం తండ్రి గఫూర్ మియా వయస్సు 72సంవత్సరాలు కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చి ఆమె కూతురు షాహిన్ బేగం ఇంటిలో ఉంటున్నాడు. అప్పుడప్పుడు పహాడీ షరీఫ్ లో ఉంటున్న ఆమె సోదరి బీజన్ ఇంటికి ఆమె తండ్రి వెళ్తుండేవాడు. ఈనెల 1న సుమారు 11:00గంటలకు ఆమె తండ్రి గఫూర్ మియా ఇంటి నుండి బయటికి వెళ్లాడు. తన తండ్రి తన సోదరి ఇంటికి వెళ్లాడని ఆమె నమ్మింది. నాలుగు రోజుల తర్వాత తన సోదరి బీజన్ కు ఫోన్ చేసి తన తండ్రి గురించి అడిగితే అతను రాలేదని చెప్పింది. దీంతో ఆమె అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల్లో వెతికిన ఫలించలేదు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని షాహిన్ బేగం పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి13): యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం జల్ పల్లి గ్రామం శ్రీరామ కాలనీకి చెందిన బోయిన్ పల్లి మమతకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె పెద్ద కుమారుడు బోయిన్ పల్లి శివకుమార్ వయసు 22 సంవత్సరాలు, అతను మీషో, ఫ్లిప్ కార్డులో డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. ఈనెల 8న ఆమె కుమారుడు శివకుమార్ తన క్లాస్ మేట్ మాన్సీహా అనే అమ్మాయితో కలిసి ఇంటికి వచ్చాడు. క్లాస్ మేట్ ని ఇంటికి ఎందుకు తీసుకువచ్చావని అతని తల్లి మమత శివకుమార్ ని అడిగింది. తన క్లాస్ మేట్ మాన్సీహా నీ తన ఇంటి వద్ద డ్రాప్ చేసి వస్తానని అక్కడనుండి వెళ్ళిపోయారు. తర్వాత అతను ఇంటికి తిరిగి రాలేదు.ఈ విషయంపై తన కుమారుడికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని ఉంది. దీంతో ఆమె అతని కుమారుడు శివకుమార్ గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల్లో వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని తప్పిపోయిన శివకుమార్ తల్లి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కందుకూరు ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన సరిత



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): కందుకూరు ఎంపీడీవోగా బి.సరిత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ఆమె బదిలీపై కందుకూరు కు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన వెంకట్రాములు నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీఅయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్రాములు నుంచి నూతన ఎంపీడీవో బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం నూతన ఎంపీడీవో సరితను మండల పరిషత్ అధికారులు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిటెండెంట్ రెహమాన్, సీనియర్ అసిస్టెంట్ పద్మ, ఏపిఎం కవిత, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటేష్, అధికారులు పాల్గొన్నారు.